మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
సోమవారం, అక్టోబర్ 2, 2023 పేజీలు :



## కాంగ్రెస్ మోసపూరిత హామీలను
# నమ్మి మోసపోవద్దు



- నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- ఇళ్ల స్థలాల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చల్లా

**వరంగల్, అక్టోబర్ 1, మనం ప్రతినిధి :** కాంగ్రెస్ నాయకుల మోసపు మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని పరకాల పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం గీసుగొండ మండలం చంద్రయ్యపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఇండ్ల స్థలాల మంజూరు పత్రాలు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకులు ఏనాడూ తెలంగాణ ప్రాంతాన్ని, ప్రజలను పట్టించుకోలేదు ఏండ్లకేండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి చేసిందేమీ లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఎడారి అవుతుందని ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు అన్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందింది. దేశానికే దిక్సూచిగా రాష్ట్రాన్ని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది. నేడు కనీవినీ ఎరగని రీతిలో ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేరుగా లబ్ధిదారులకు చేరవేస్తున్న ఘనత కేసీఆర్ ది. ఇక్కడ గ్యారెంట్ స్కీంలు అని బీరాలు పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో -మిగతా 2లో

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని మర్యాదపూర్వకంగా కలిసిన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్



**శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 1 :** ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివరాజ్ గౌడ్ మల్లికార్జున్ ఖర్గే కి భువనగిరి నియోజకవర్గంలో ఉన్న వాస్తవ పరిస్థితులను వారి దృష్టికి తీసుకెళ్లి, భువనగిరి నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ ఓటర్లు ఉన్నారని కొండా లక్ష్మణ్ బాపూజీ తర్వాత నియోజకవర్గంలో బీసీలు ఎమ్మెల్యేగా గెలవలేదని ఈసారి నియోజకవర్గ ప్రజలు బీసీని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం అని కంకణ బద్ధులై ఉన్నారని మల్లికార్జున్ ఖర్గే కి తెలియజేశారు... ఆయన సానుకూలంగా స్పందించి బీసీలకు భువనగిరి నియోజకవర్గ టికెట్ ఇచ్చేందుకు కమిటీలో చర్చిస్తామని, ఎవరికి ఇంకా టికెట్ కన్ఫామ్ చేయలేదని ఖర్గే తెలిపినట్టు శివరాజ్ గౌడ్ తెలిపారు..అనంతరం పచ్చిమట్ల శివరాజు గౌడ్ తన పూర్తి బయోడేటాను ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి ఇవ్వడం జరిగింది... తన పైన ఖర్గే సనుకూలంగా స్పందించినట్టు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ తెలిపారు...

## ఛాంబర్ ఆఫ్ కామర్స్ వజ్రోత్సవ వేడుకలకు
# హాజరైన మంత్రి నిరంజన్ రెడ్డి







**వరంగల్, అక్టోబర్ 1, మనం ప్రతినిధి :** వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలకు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1948 లో వర్తక సంఘముగా ఏర్పడిన ఈ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరవాత రూపాంతరం చెంది 1967 ఛాంబర్ ఆఫ్ కామర్స్ గా మారింది తన తండ్రికి ఈ కూరగాయల, గ్రేన్ మార్కెట్ ఎంతో సంబంధం ఉందని ఒక లారీ డ్రైవర్ కొడుకుగా ఈ ప్రాంత బిడ్డగా ప్రాంత ప్రజలకు గెలిపిస్తే తాను నేడు శాసనసభ్యునిగా ఉన్నానని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాంతంలో ఎలాంటి ఇండస్ట్రీస్ లేవు కేవలం కార్మికులు ఈ మార్కెట్ల పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. రైతులందరూ పసుపు మిర్చి కాటన్ ఇలా అన్ని రకాల ధాన్యాలను తీసుకొని రావడం వల్లనే ఈ మార్కెట్ ఎంతో అభివృద్ధి చెందిందని చాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధికి రైతుల భాగస్వామ్యం ఎంత ఉందని ఎమ్మెల్యే అన్నారు

గతంలో ఇక్కడ ఆజంజాహి మిల్స్, తోళ్ల పరిశ్రమ, ఎనమాముల మార్కెట్ వ్యాపార వాణిజ్యాలు ఉపాధికి తోడ్పాటునందించాయని నేడు ఆజాంజాయి మిల్స్, తోళ్ల పరిశ్రమ అంతరించిపోయిందని కేవలం ఇక్కడ మిగిలి ఉన్నది ఏనుమాముల మార్కెట్ అని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ ఉద్యమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ వారి పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్యే గుర్తు చేశారు

తెలంగాణ వచ్చిన తరువాత ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నాం ఆర్తిదారులకు లైసెన్స్ ఇచ్చుకున్నాం నాడు హరీష్ రావు మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇదే చాంబర్ ఆఫ్ కామర్స్ 30 గుంటల స్థలాన్ని కేటాయించడం జరిగిందని నేడు ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనాన్ని నిర్మించుకోవడానికి 5కోట్ల నిధులు అందించడానికి సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. వజ్రోత్సవాల సందర్భంగా అధ్యక్ష కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జడ్పీ చేర్మెన్ గండ్ర జ్యోతి, ఆర్ అండ్ బి కార్పొరేషన్ చేర్మెన్ మెట్టు శ్రీనివాస్, హ్యాండిక్రాఫ్ట్ చేర్మెన్ సంపత్ కుమార్, మాజీ మేయర్ గుండా ప్రకాష్, రాష్ట్ర సరోగసి బోర్డ్ మెంబర్ హరి రమాదేవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి లెద ప్రకాష్ రాజు, రమేష్ బాబు, కుమారస్వామి కటకం పెంటయ్య, తోట సంపత్, కుమారస్వామి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత రైతులకు పంట నష్ట పరిహారం చెక్కులను పంపిణీ చేసిన పెద్ది

-గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పని కేసీఆర్ చేశాడు అంటు కితాబు..

-చెక్కులు తీసుకునే చేతులతోనే ఆశీర్వదిద్దాం కేసీఆర్ ని గెలిపిద్దాం..

-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి..



**చెన్నారావుపేట, అక్టోబర్ 1, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రైతులకు పంట నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 22 నుంచి ఏప్రిల్ 27 వ తేదీ మధ్యలో పలు దఫాలుగా కురిసిన గాలి వాన వడగండ్లతో అకాల వర్షాల కారణంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. పంటలు చేతికొచ్చే దశలో అప్పటి వర్షాలు తీవ్ర నష్టాన్ని కలుగజేసిన తీరును అర్థం చేసుకొని, రైతులకు భరోసా కల్పించేందుకు స్వయంగా సీఎం కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ఆరోజే ఎకరాకు పదివేల చొప్పున పరిహారం అందజేస్తామని చెప్పారు. అదే హామీ నేడు చెక్కుల రూపంలో మీ చేతికి అందుతున్నాయని రైతు కృంగిపోయిన ప్రతీసారి చేయూతనిస్తూ, భరోసా నింపుతున్నది కేసీఆర్ అని సాయం పొందిన చేతులు నిండు మనస్సుతో మరోసారి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. రైతుకు ఏ కష్టం వచ్చినా కొండంత అండగా కేసీఆర్ ఉండగా తమకు ఎలాంటి ఇబ్బందులూ రావనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యం కారణంగా గంటల వ్యవదిలో తుడిచి పెట్టుకుపోవడం అత్యంత బాధాకరం అలాంటి సమయంలో భుజం తట్టి నేనున్నా అని నిరూపించుకున్న వ్యక్తి మన కెసీఆర్. అకాల వర్షాలతో గతంలో చాలా సార్లు నష్టపోయినం కానీ, అప్పటి నాయకులు ప్రతీసారి పంటల్ని పరిశీలించుడు, ఫొటోలకు పోజులిచ్చుడు, పత్తా లేకుండా పోవుడు ఇదే జరుగుతుండే కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు. ఒకప్పటితో పోల్చితే వ్యవసాయం పండుగైంది.రైతుల్లో ఆనందం వారి మోహాల్లో చిరునవ్వు శాశ్వతంగా ఉండేందుకు రైతు పక్షపాతి కే.సీ.ఆర్ కి అండగా నిలుస్తూ, గులాభి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా రైతులు పాల్గొన్నారు





# హనుమకొండలో గర్జించిన గౌడులు

-గౌడులను విస్మరించిన పార్టీలకు శంకరి గిరి మాన్యాలే....

-పాపన్న గౌడ్ స్పూర్తితో ఎన్నికల్లో పోరాడాలి...

-జాజుల శ్రీనివాస్ గౌడ్



**కాజీపేట, అక్టోబర్ 1, మనం న్యూస్ :** శాసనసభ ఎన్నికల్లో 12 శాతం జనాభా ఉన్న గౌడులను విస్మరించిన రాజకీయ పార్టీలకు శంకరగిరి మాన్యాలే ఖాయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం మైదానంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బైరి రవికృష్ణ గౌడ్ అధ్యక్షతన గౌడ గర్జన సభ జరిగింది.మొదట ఏకశిలా పార్కు నుంచి కోలాటాలతో నృత్యం చేస్తూ గీత కార్మికులు మోకు ముత్తాతులతో ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ రెడ్ల, వెలమల పార్టీలుగా అవతరించిందని దుయ్యబట్టారు. కెసిఆర్ ప్రకటించిన 119 సీట్లలో టిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫాములు ఇవ్వలేదు. వరంగల్ కార్పొరేషన్ గత ఎన్నికలలో బీఫామ్ ఇచ్చిన రవి కృష్ణ గౌడ్ నుండి తీసుకొనివేరే వ్యక్తికి ఇచ్చిన సందర్భం ఉన్నందున బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గౌడుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ పార్టీలు శాసనసభ స్థానాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గౌడుల రాజకీయ వాటా కోసం ఓరుగల్లు గడ్డ నుంచే రాజకీయ సమర శంకరావం మొదలుపెట్టాలని స్పష్టం చేశారు. గౌడులు చైతన్యమై బీజేపీ, కాంగ్రెస్,బి.ఆర్.యస్ పార్టీలకు గురి పెట్టాలని పిలుపునిచ్చారు.అగ్రవర్ణ పార్టీలు బీసీని ముఖ్యమంత్రి చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడులు పోరాట చేయవలసిన సమయం ఆసన్నమైందని ఉద్బోధించారు. గౌడుల హక్కుల సాధన కోసం ప్రతి గీత కార్మికుడు పని చేయాలని సూచించారు.బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం మెడలు వంచైనా గీత కార్మికుల సమస్యలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.గీతవృత్తిలో మృతి చెందిన గీత కార్మికునికి రూ 10 లక్షల ఎక్స్గ్రేషియా,మోఫయిడ్ వాహనాలు, 560జీవో ప్రకారం ప్రతి గౌడ సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని కోరారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అడుగడుగునా గౌడులను అణచివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత వరంగల్ మహా నగర పాలక సంస్థ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు గౌడ్లను విస్మరించాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గౌడ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్,కాంగ్రెస్ ఓబీసీ సెల్ నాయకుడు కత్తి వెంకటస్వామి గౌడ్,బుర్ర విద్యాసాగర్ గౌడ్, పెద్ది వెంకటనారాయణ గౌడ్, పులి సారంగపాణి గౌడ్ నాగపురి రాజమౌళి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,చిర్ర రాజు గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్,జనగాం శ్రీనివాస్ గౌడ్, తీగల జీవన్, గౌని సాంబయ్య గౌడ్, భీమగాని సౌజన్య గౌడ్,తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి మల్లేశం గౌడ్, నకిరే కంటి మోహన్ గౌడ్, తాలపెల్లి సురేష్, రామస్వామి గౌడ్, బుర్ర సుధాకర్, వల్లాల గంగాధర్, చిర్ర నర్సింగ్ పిల్లల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలను...





**మొదటి పేజీ తరువాయి....** ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు తెలియజేయాలని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం బీఆర్ఎస్ కే, అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి హ్యాట్రిక్ నమోదు చేస్తారని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. గతంలో గీసుగొండ మండలం గతంలో ఎలావుంది, ప్రస్తుతం



ఎలా ఉందో ప్రజలు గమనించాలి. నేడు గ్రామాలకు, మండలాలకు అనుసంధానంగా ఉండే రహదారులు వేసుకు న్నాం. పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాలన్ని అభివృద్ధి చేసుకున్నాం. కాంగ్రెస్ పాలనలో వలసలు వెళ్లిన మన ప్రాంత వాసులకు వాపసు రప్పించిన ఘనత కేసీఆర్ దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐని అభినందించిన నాయకులు



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1, మనం న్యూస్ :** స్టేషన్ ఘన్‌పూర్ సీఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సట్ల రాజును అధికార పార్టీ నాయకులు, టిడిపి నాయకులు ఆదివారం శాలువాలు, బొకేలు అందించి అభినందించారు. సీఐని కలిసిన వారిలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలీద వెంకన్న, బుర్ల శంకర్, సింగపురం జగన్, పల్లె రవి, పోగుల సారంగపాణి, తోట వెంకన్న, రజాక్ యాదవ్, సెల్ కొమురెల్లి, సింగపురం రవి, శ్రీనివాస్, తాటికొండ వినయ్ కుమార్, పోగుల సుధాకర్ తదితరులున్నారు. టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మోటం శ్రీనివాస్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూగుల్ మోహన్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు మాదిరెడ్డి ధర్మారెడ్డి, కలకోట రమేష్, లాలు, అరుణ్ నాయక్ లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ లు యువజన సంఘాల నాయకులు సీఐ ని అభినందించారు.

## లోకేష్‌కు నోటీసులు సిగ్గుచేటు



**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 1, మనం న్యూస్ :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు సిఐడి నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మోటం శ్రీనివాస్, ఎస్టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ మోహన్ నాయక్ అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ చరిత్ర, ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్ర బాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలు పెట్టడం, అవినీతికి ఆమడ దూరంలో ఉండే లోకేష్ కు నోటీసులు ఇవ్వడం జగన్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ చంద్రబాబు కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వివిధ రాష్ట్రాలతో పాటు పలు దేశాల్లో బాబుకు మద్దతు తెలుపుతున్న తీరును వైఎస్ జగన్ గుర్తించి వెంటనే చంద్రబాబును జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మాదిరెడ్డి ధర్మారెడ్డి, కలకోట రమేష్, అరుణ్ నాయక్, లాలూ నాయక్ ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్యకలాపాలను నిర్వహించిన మేయర్ గుండు సుధారాణి



**జిడబ్ల్యూఎంసీ, అక్టోబర్ 1, మనం న్యూస్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వార్షిక స్వచ్ఛతా హి సేవా 2023, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0, సఫాయిమిత్ర సురక్ష శివిర్ లో భాగంగా ఆదివారం ఉదయం భద్రకాళి దేవస్థానం నందు ఉదయం 10.00 నుండి భద్రకాళి దేవస్థానంలో నుండి భద్రకాళి ప్రధాన ముఖ ద్వారం మెయిన్ రోడ్ వరకు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, స్థానికి కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్ లతో కలసి పారిశుద్ధ్య కార్యకలాపాలను గ్రేటర్ నగర మేయర్ గుండు సుధారాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ వింగ్ అధికారులు, మెప్మా సిబ్బంది, ట్రాన్స్ జెండర్లు, నర్సింగ్, ఎన్ఎస్ఎస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ జాన్ నర్సింగ్ కళాశాలలో 'ఏక్ తారీకు ఏక్ గంట ఏక్ సాత్ '



**హసన్‌పర్తి, అక్టోబర్ 1, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎల్లాపూర్ శివారులో గల సెంట్ జాన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ఆదివారం ఏక్ తారీకు ఏక్ గంట ఏక్ సాత్ అనే నినాదంతో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ పంజాల శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతా అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలోని ఆవరణంలో యాజమాన్యం, విద్యార్థులచే చుట్టూ పరిసర ప్రాంతాలలో గల పిచ్చి మొక్కలను శుభ్రం చేశారు .ఈ సందర్భంగా ఆయన కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరిస్తూ స్వచ్ఛత బక్వాడ, స్వచ్ఛత సేవ్ అనె ఒక సేవ భావంతో ప్రతి ఒక్కరు కార్యక్రమాన్ని బాధ్యతగా స్వీకరించాలనెది ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఈ కళాశాల యొక్క పూర్తి సహాయ సహకారాలను అందించి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్ జాన్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శమీమా, మైత్రి స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ పుదారి కవిత, కళాశాల ఉపాధ్యాయులు సుజాత ,పిబా, జ్యోత్స్న, కళాశాల బృందం ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ గెలుపు ఖాయం.. మళ్లీ సీఎం కేసీఆరే

**-ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



**నర్మెట్ట, అక్టోబర్ 1, మనం న్యూస్ :** రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలుస్తుందని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిలుస్తారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. నర్మెట్ట చౌరస్తాలో ఆదివారం ప్రజలు నాయకులతో మాట్లాడి పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం అడ్డుపడిన సంక్షేమ పథకాలు ఆగలేదని అమలు చేసిన ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని ఉచిత విద్యుత్తు సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను గెలిపించాలని అన్నారు. కేసీఆర్ కేటీఆర్ అడుగు జాడల్లోనే తాను నిరంతరం ప్రజాసేవలో ఉంటానని తెలిపారు. గానుగుపాడు కల్వర్టుకు తాత్కాలిక పైపులు వేసి వాహనాల రాకపోకను సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఈ హుస్సేన్ కు ఫోన్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, మాజీ సర్పంచ్ నాగంపల్లి శ్రీనివాస్, నాయకులు బెడదాం సుధాకర్, గోపగోని యాదగిరి, స్వామి, శ్రీధర్, శోభన్ బాబు, అంజయ్య, రవి, చంద్రకాంతం, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**చెన్నారావుపేట, అక్టోబర్ 01, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండల పరిధిలోని బోడ మాణిక్యం తండా గ్రామ పంచాయతీకి చెందిన బోడ సురేష్ వ్యవసాయ బావి వద్దకి వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి ఓ రైతు మృతి చెందిన ఘటన చెన్నారావుపేట మండల పరిధిలో బోడ మాణిక్యం తండా గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బోడ సురేష్ (32) మధ్యాహ్నం పూట పత్తి చేనుకు మందు కొట్టడానికి వచ్చి 5:30 సమయంలో పక్కన ఉన్న కరెంటు తీగలు తగలడంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. బావి వద్దకు వెళ్లి పత్తి చేనుకు మందు కొట్టి వస్తానని చెప్పిన సురేష్ విగత జీవిగా పడి ఉన్న విషయం తెలుసుకున్న భార్య సుజాత కూతురు బిందు ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరుగా మున్నీరుగా విలపించారు.

## రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, అక్టోబర్ 1, మనం న్యూస్ :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని, 21 వ వార్డుకు చెందిన పాలకుర్తి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయనిధి నుండి రూ 2,00,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ముఖ్య నాయకులు గుంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాని కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



**భీమారం, అక్టోబర్ 1, మనం న్యూస్ :** జాతీయ సేవా పథకం నిర్వహణలో భాగంగా భీమారం లోని శివాని డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద శివాని కళాశాల కరస్పాండెంట్ స్వామి గౌడ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సురేష్ విద్యార్థులతో కలిసి రోడ్లను శుభ్రపరిచారు. అనంతరం స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనలని అన్నారు. స్వచ్ఛ భారత్ లో భాగంగా ఇంటిని, కాలనీని, నగరాన్ని శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యారిణులు తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుల్ల గ్రామంలో పర్యటించిన

# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**-గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ప్రారంభం..**

**-రూ. 2 కోట్ల 50 లక్షలతో పోలారం రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లా..**



**వరంగల్ రూరల్, అక్టోబర్ 1, మనం న్యూస్ :** ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో ఆదివారం ఉదయం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ 16 లక్షలతో నూతనంగా నిర్మించిన పల్లె దవఖాన ప్రారంభం, రూ. 2 కోట్ల 50 లక్షలతో నీరుకుల్ల గ్రామం నుంచి పోలారం వరకు నూతన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు సమావేశంలో గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సొసైటీ, మార్కెట్ చైర్మన్ లు కమిటీ సభ్యులు రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యువత నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

**-సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి..**



**నర్మెట్ట, అక్టోబర్ 1, మనం న్యూస్ :** గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సమాజం పరిపూర్ణ ఆరోగ్యంతో ఉంటుందని సర్పంచ్ ఆ మెడపు కమలాకర్ రెడ్డి. మండల వైద్యాధికారి కిషోర్ అన్నారు స్వచ్ఛతాహి ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పలు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పిఎస్‌సీ లో పిచ్చి మొక్కలను చెత్తా చేదారాన్ని తొలగించి వారు మాట్లాడారు. తడి పొడి చెత్తను మురుగు కాల్వల్లో గాని రోడ్లపైన గాని వేయకుండా గ్రామపంచాయతీ వారి చెత్త ట్రాక్టర్ లోనే పడవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందకట్ల శ్రీధర్, వార్డు సభ్యులు ముక్కెర మహేందర్, పొన్నం బాలకృష్ణ, తీగుళ్ల అండాలు, స్టాఫ్ నర్స్ సామ్రాజ్యం, శ్రీలత, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం లు విజయశాంతి, కర్ణ, ఆశాలు మంగా, చంద్రకళ, శ్వేతా, శ్యామల, విఓఏ లు రజిత, గంగం లత, గ్రామపంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఖిలాషాపురంపై వివక్ష ఎందుకు

**-ఖిలాషాపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి**

**- నిరసనకు దిగిన గ్రామస్తులు**

**- ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం..**

**- జేపీసీ నాయకుల వెల్లడి**



**జనగామ, అక్టోబర్ 1, మనం ప్రతినిధి :** జనగామ జిల్లా రఘునథపల్లి మండలం లోని ఖిలాషాపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ధర్నా లో జేఏసీ అధ్యక్షుడు శాగ కైలాసం, దొంగ మైపాల్ రెడ్డి, కొడిదేటి శంకర్, నక్క సుదర్శనం, శాగ శ్రీను, గజ్జి వీర వజ్రయ్య, శివరాత్రి సిద్దులు, యామంకి సుధాకర్, లక్ష్మీనర్సయ్య, చంద్రమౌళి, యాదగిరి, కుమార్, రాజు తదితరులు మాట్లాడారు. ఖిలాషాపురం గ్రామాన్ని మండలం చేయాలని ఇప్పటికే ఎన్నో ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. పలుమార్లు గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలంతా కలిసి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసమని, అయితే ప్రభుత్వం తమ విన్నపాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నో గ్రామాలను మండలాలు చేసిన కేసీఆర్ సర్కారు తమపై ఎందుకు వివక్ష చూపుతుందో అర్థం కావడం లేదన్నారు. తమ గ్రామాని ఎంతో చరిత్ర ఉందని.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్ నెరవేర్చాలని కోరారు లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.

# కాషాయ జెండా ఎగరవేయాలి



**నర్మెట్ట, అక్టోబర్ 1, మనం న్యూస్ :** తెలంగాణలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేసి కాషాయ జెండాను ఎగరవేయాలని బూత్ సంపర్క అభయాన్ ఇంచార్జి యుగంధర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి మండల శాఖ అధ్యక్షుడు దరావత రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం ప్రధాని మోడీపై విమర్శ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు తొమ్మిదేళ్ల పాలనలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో అమలు చేసిన పథకాలను అందించిన నిధులను దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచ దేశాల సరసన నిలిపిన తీరును ఇంటింటికి ప్రచారం చేసి టిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రచారం నిర్వహించాలని గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి సుక్కమ అనిల్ కుమార్ మండల కార్యదర్శి ధరావత్ వినోద్ బీజేవైఎం మండల అధ్యక్షుడు పోలురాజు కిసాన్ మోర్చా మండలా ధ్యక్షుడు జగతి నాగేశ్వర్ సీనియర్ నాయకులు కొన్ని రాజు సాతెలి రాజు మధు బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మేడబోయిన రాజు స్పోర్ట్స్ కన్వీనర్ నక్క సంపత్ వివిధ గ్రామాల భూత అధ్యక్షులు పాతూరు నారాయణరెడ్డి ముదిగొండ ప్రభాకర్ చెవుల రాజు రాజబోయిన జహంగీర్ పాల్గొన్నారు.

## గండ్ర యువసేన

# ఉపాధ్యక్షులుగా జూపాక రమేష్



**రేగొండ, అక్టోబర్ 1, మనం న్యూస్ :** గండ్ర యువసేన మండల ఉపాధ్యక్షులుగా మండలంలోని జూబ్లీనగర్ గ్రామానికి చెందిన జూపాక రమేష్ ఎన్నికైనట్లు మండల అధ్యక్షులు రజినికాంత్ తెలిపారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నిరంతరం చేస్తు రానున్న ఎన్నికల్లో గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తానాన్ని అన్నారు. నాపై నమ్మకంతో గండ్ర యువసేన ఉపాధ్యక్షుడిగా కల్పించినా ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లు గీత కార్మిక యువజన సంఘం

# నూతన కార్యవర్గం ఎన్నిక



**లింగాల ఘనపురం, అక్టోబర్ 1, మనం న్యూస్ :** మండల కేంద్రంలో మల్లన్న గుడి ఆవరణం వద్ద కల్లు గీత కార్మిక యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవటం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను, యువజన సంఘం అధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా ఎడ్ల యాకూబ్, గౌరవ అధ్యక్షులు ఎడ్ల రాజు, ఉపాధ్యక్షులుగా వద్ది కుమార్, కార్యదర్శి బోయిని వెంకటేష్ (గడ్డం), కమిటి మెంబర్స్ ఆకుల నాగరాజు, బోయిని అశోక్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయిని సురేష్, బెజ్జం అశోక్, రాగుల వెంకటేష్, బెజ్జం మహేష్, బెజ్జం మల్లికార్జున్, ఎడ్ల వసంత్ కుమార్, బోయిని అయోధ్య సాయి, బెజ్జం చిన్న ఆంజనేయులు, బోయిని జంపయ్య, ఎడ్ల తిరుపతి, పులకరం యకయ్య, బోయిని శివకృష్ణ, జుట్టుయాకేష్, బెజ్జం కృష్ణ, రాగుల యాదగిరి, అన్నపు రమేష్, బోయిని యాకయ్య, ఎడ్ల కిషన్, బోయిని మహేష్, గంగాదేవి గణేష్, బోయిని మహేష్, ఎడ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

### ఛాంబర్ ఆఫ్ కామర్స్ వజ్రోత్సవ వేడుకలకు

# హాజరైన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు





వరంగల్, అక్టోబర్ 1, మనం న్యూస్ : వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే విప్ వినయ్ భాస్కర్, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి, ఇతర ప్రజాప్రతి నిధులతో కలిసి హాజరైనారు.





# అక్టోబర్ 1 ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

**-వృద్ధాప్యము ఎవరికి శాపం కాకూడదు... వృద్ధులకు ట్రిబ్యునల్ బెంచ్ వరం**

**- డాక్టర్ అనితా రెడ్డి సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ వయొ వృధుల న్యాయ స్ధానము ట్రిబ్యునల్ బెంచ్**



**బాలసముద్రం, అక్టోబర్ 1, మనం న్యూస్ :** ఈ ఆధునిక కాలంలో ముఖ్యంగా పిల్లలు విదేశాల్లో స్థిరపడు తుండడంతో చాలా మంది వృద్ధులు తమ పిల్లల నిరాథరనకు నిర్లక్షానికి గురి అయి ఆర్థిక ఇబందులతొ ఒంటరి తనంతో ఎన్నో అవమానాలు భరిస్తున్నారు కనీస అవసరాలు తీర్చుకోలేని నిస్సహాయ స్థితి లొ ఉన్నారు. ఒంటరి వారి పరిస్టితి ఇంకా ధారునంగా వుంది. అందుకు గాను న్యాయ పరమైన అండ కావాలిసి వచ్చింది. అప్పుడు వృద్ధుల 2007 చట్టం వచ్చింది అందుకే ట్రిబ్యునల్ వెలిసింది, సివిల్ కోర్టు లలో అనేక కేసులు పేరుకు పొవటము వలన వృద్ధులకు సత్వర సముచిత న్యాయము కలిపించుటకు ట్రిబ్యునల్ ఏర్పాటు గావించారు ప్రభుత్వం, అయితే నిజానికి ట్రిబ్యునల్ బెంచ్ పట్ల సరి అయిన అవగాహన ప్రజల్లో లేదు ఈ చట్టం పై ప్రచారలోపం వల్ల ప్రజల్లో అవగాహన కలుగ లేదన్నది ఒప్పు కావల్సిన నిజం, అందుకే ఇంకా న్యాయము కలిపించుటకు ట్రిబ్యునల్ చట్టం లో కీలకమైన మార్పులు చేర్పులు చేసారు. వృద్ధ తల్లిదండ్రులను విస్మరిస్తే కేసులు, ఆస్తులు వాపస్, గిఫ్ట్ డీడ్‌లే కాదు రిజిస్ట్రేషన్ చేసినవి కూడా, వృద్ధుల సంరక్షణ చట్టంలో చాలా సవరణలు అమలుకు చర్యలు, నిర్ణీత గడువులో పరిష్కరించేలా మార్గదర్శకాలు రూపొం దించారు, వృద్ధులకు భరోసా కల్పించేం దుకు దేశంలో ఎక్కడాలేనివిధంగా, మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్స్ చట్టం -2011లో పలు కీలక మార్పులు చేసింది. సంరక్షణను పట్టించుకోని తమ పిల్లల నుంచి ఇప్పటి వరకు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తులనే తీసుకొనే అవకాశం ఉండగా, తాజా గా ఇకపై రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులనూ తిరిగి తమ పేరిట బదలాయించుకునేలా చట్టాన్ని సవరిం చింది. అదీగాక ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది, ఇదివరకు ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేరు మీదకు బదలాయిం చేందుకు అనేక కారణాలను చూపాల్సి ఉండేది. ప్రస్తుతం అలా కాకుండా పిల్లలు తమను సరిగా చూసుకోవటం లేదని చెప్తే చాలు ఆస్తులను వెనక్కి బదలాయిస్తారు. జీవన భృతిని పెంచాలని కోరుతూ తల్లిదండ్రులు, వృద్ధులు తిరిగి ట్రిబ్యునల్‌లను ఆశ్రయించవచ్చు మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజెన్స్ చట్టం-2011 ప్రకారం తల్లిదండ్రులు, వృద్ధులను నిరాదరణకు గురి చేసినా, జీవన భృతి కల్పించని పిల్లల నుంచి గిఫ్ట్‌గా రాసిచ్చిన ఆస్తులను మాత్రమే ఇప్పటివరకు వెనక్కి తీసుకొనే అవకాశం ఉన్నది. కానీ ప్రస్తుతం ఆ గిఫ్ట్ డీడ్ ఆస్తులతో పాటు, రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులను కూడా వెనక్కి తీసుకొనేలా చట్టాన్ని ప్రభుత్వం సవరించింది., ఇప్పటి వరకు ట్రిబ్యునల్‌లో దాఖలైన ఫిర్యాదుల పరిష్కారానికి గతంలో నిర్ణీత కాలపరిమితి లేదు. ప్రస్తుతం 90 రోజుల్లోగా పరిష్కరించాలి. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మరో 30 రోజులు పొడగించవచ్చు. వయోవృద్ధుల కోసం ప్రభుత్వం హెల్ప్‌లైన్ నంబర్ 14567 సేవలకు 2019లో శ్రీకారం చుట్టింది. ఆ హెల్ప్‌లైన్‌కు వచ్చిన కాల్స్‌ను విశ్లేషించగా 46 శాతం మంది వృద్ధ మహిళలు, 54 శాతం మంది వృద్ధ పురుషులు వేధింపులకు గురవుతున్నట్టు గుర్తించింది. మొత్తం కాల్స్‌లో 39 శాతం నిరాదరణకు, 18 శాతం ఆర్థికపరమైన వేధింపులకు గురవుతున్నామని ఆశ్రయిస్తున్నవేనని అధికారులు గమనించారు. వృద్ధులను వేధింపులను గురిచేస్తున్న వారిలో కొడుకులు 56 శాతం, కోడళ్లు 13 శాతం, కూతుళ్లు 7 శాతం ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వృద్ధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఆస్తి లాక్కొని తల్లిదండ్రులను గెంటేస్తున్న వారున్నారు, తిండి పెట్టకుండా నరకం చూపించిన కొడుకు లున్నారు, సూటిపోటి మాటలతో క్షోభకు గురిచేసినవారున్నారు, అంత్యక్రియలకు కూడా రాని కఠినాత్ములున్నారు, వీళ్లందరికీ గడ్డి పెట్టేలా, వృద్ధులకు ఊతమయ్యేలా, ఆస్తులను వెనక్కి తీసుకొనే చట్టం వచ్చింది, కొడుకులు, కూతుళ్లను దారిలో పెట్టే బాధ్యత తీసుకొన్నది. శుభ పరినామం వేధిస్తే చర్యలు తప్పవు వృద్ధులు సంతోషకరమైన జీవనాన్ని గడిపేందుకు కావాల్సిన చర్యలన్నీ ప్రభుత్వం చేపడుతున్నది.

## జాతీయ మీడియా సదస్సులో పాల్గొన్న మట్టపల్లి రజనీకాంత్



**వరంగల్, అక్టోబర్ 1, మనం న్యూస్ :** ఢిల్లీలో జరుగుతున్న జాతీయ మీడియా సదస్సుకు హాజరైన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం.

## గణపతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, అక్టోబర్ 1, మనం న్యూస్ :** గణపతి ఉత్సవాలలో భాగంగా అండర్ రైల్వే గేట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారిని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ తో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దర్శించుకున్నారు.

## క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి నిరంజన్ రెడ్డి



**వరంగల్ టౌన్, అక్టోబర్ 1, మనం న్యూస్ :** ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశానికి హాజరై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆహ్వానం మేరకు ఓసిటీలోని క్యాంపు కార్యాలయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట శాసన మండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్ ఉన్నారు.

